బాలానగర్ అభివృద్ధే ధ్యేయం

● కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి



రాజుకాలనీలో రోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి

కూకట్‌పల్లి, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): బాలానగర్ డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే ధ్యేయంగా పని చేస్తున్నామని కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని రాజుకాలనీలో గురువారం జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి కార్పొరేటర్ పర్యటించారు. కాలనీలో నెలకొన్న సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కరిస్తామని ఆయన స్థానికులకు హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఈ, బీఆర్ఎస్ నాయకులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప పడిపూజలో కార్పొరేటర్ ముద్దం



అయ్యప్ప పూజలో పాల్గొన్న కార్పొరేటర్ నర్సింహ యాదవ్

కూకట్‌పల్లి, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): ఓల్డుబోయినపల్లిలో అయ్యప్ప పడిపూజలు వైభవంగా కొనసాగుతున్నాయి. గురువారం వల్లభ్‌నగర్‌లోని శ్రీనివాస్‌గౌడ్ నివాసంలో నిర్వహించిన అయ్యప్ప పడి పూజలో కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్‌ను అయ్యప్ప స్వాములు శాలువాతో ఘనంగా సత్కరించారు. అయ్యప్ప దీవెనలతో అందరూ చల్లగా ఉండాలని కోరుకున్నట్లు కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు జంగయ్య, కిరణ్‌గౌడ్, పవన్‌గౌడ్, ఏడుకొండలు, మల్లేశ్‌యాదవ్, అయ్యప్ప భక్తులు తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణ సేవా సమాఖ్య మూసాపేట అధ్యక్షుడిగా సూర్యనారాయణమూర్తి

కూకట్‌పల్లి, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): బ్రాహ్మణ సేవా సమాఖ్య మూసాపేట అధ్యక్షుడిగా సూర్యనారాయణమూర్తి ఎన్నికయ్యారు. గురువారం మూసాపేటలో జరిగిన బీఎస్ఎస్ ఎన్నికలు నిర్వహించారు. ఉపాధ్యక్షుడిగా అదుర్తి మారుతి, ప్రధాన కార్యదర్శిగా మైలవరపు భాస్కరశర్మ, కోశాధికారిగా వేమూరి హనుమంతరావు, గౌరవ అధ్యక్షురాలిగా గరికపాటి రమాదేవిలు ఎన్నికయ్యారు. సంఘం అభివృద్ధికి తమ వంతుగా కృషిచేస్తామని అధ్యక్ష, కార్యదర్శులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాలరత్నం, రేణుక, అనిత, సుగుణ, చంద్రశేఖర్, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతా ప్రమాణాలతో అభివృద్ధి పనులు

● మాజీ కార్పొరేటర్ బాబూరావు



వరదనీటి కాలువ పనులను పరిశీలిస్తున్న మాజీ కార్పొరేటర్ బాబూరావు

హైదర్‌నగర్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని మాజీ కార్పొరేటర్ బాబూరావు అధికారులకు సూచించారు. కేపీహెచ్‌బీ కాలనీ ఫేజ్-15 వెంకటరమణ కాలనీలో జరుగుతున్న వరద నీటి కాలువ పనులను గురువారం మాజీ కార్పొరేటర్ బాబూరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పనులు త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. అనంతరం కేపీహెచ్‌బీ కాలనీ ధనలక్ష్మి సెంటర్ వద్ద జరుగుతున్న నాలా పనులను పరిశీలించారు. కార్యక్రమంలో సైట్ ఇన్‌చార్జి చెన్నకేశవులు, నాయకులు భాస్కర్‌రావు తదితరులు పాల్గొన్నారు.


సాయిబాబా ఆలయంలో పూజలు



అన్నప్రసాద వితరణలో పాల్గొన్న భక్తులు

హైదర్‌నగర్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్‌లోని షిరిడీ సాయిబాబా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. హారతి పూజలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్‌గౌడ్ పాల్గొన్నారు. సాయిబాబా దయతో అందరూ బాగుండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, భక్తులు, స్థానికులు పాల్గొన్నారు.

డీసీసీ అధ్యక్షుడికి శుభాకాంక్షల వెల్లువ



వజ్రేష్ యాదవ్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న నాయకులు

హైదర్‌నగర్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): డీసీసీ అధ్యక్షుడిగా నియమితులైన తోటకూర వజ్రేష్‌యాదవ్‌కు పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. గురువారం ఆయన నివాసంలో టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం నాయకులతో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మేడ్చల్ ఏఎంసీ చైర్మన్ నర్సింలుయాదవ్, టీఎంసీ ఉపాధ్యక్షురాలు అంజలియాదవ్, బీ-బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, కృష్ణ రాజపుత్, ప్రవీణ్‌కుమార్, మహేష్ యాదవ్, మొయినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

చలికాలం జరభద్రం

చిన్నారులు, వృద్ధులపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ● జాగ్రత్తలు తప్పనిసరంటున్న వైద్యనిపుణులు



మూసాపేట పీహెచ్‌సీలో వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ సంధ్య

కూకట్‌పల్లి, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): రోజురోజుకూ చలి తీవ్రత పెరుగుతోంది. శీతల గాలులతో పాటు వ్యాధులు అదే స్థాయిలో విజృంభిస్తాయి. సరైన జాగ్రత్తలు పాటించకుంటే.. ఆస్తమా, ఆయాసం వంటి గుండెజబ్బులు ఇబ్బంది పెడతాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఉదయం జాగింగ్, వాకింగ్ వెళ్తే చర్మం పొడిబారి బిగుసుగా మారే అవకాశం ఉందంటున్నారు. శీతా కాలంలో కాళ్ల మడమలు, పెదాలు, పగలడం వంటి సమస్యలు వస్తాయి. ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులపై చలి ప్రభావం ఎక్కువగా ఉంటుంది. జాగ్రత్తలు పాటిస్తే చలి కాలంలో వాధుల బారిన పడకుండా రక్షించుకోవచ్చని వైద్యులు సూచిస్తున్నారు.

అప్రమత్తంగా ఉండాలి

ఆస్తమా, ఆయాసం వంటి వ్యాధిగ్రస్తులు వారికి సంబంధించిన మందులు ఎప్పుడు అందుబాటులో ఉంచుకోవాలి. దుమ్ము, ధూళికి దూరంగా ఉండాలి. చల్లని గాలిలో తిరగరాదు. శ్వాసనాళాలు మూసుకుపోకుండా డాక్టర్ సలహా మేరకే మందులు వాడాలి.

ఈ జాగ్రత్తలు తప్పనిసరి...

- చలిగాలులు వీస్తున్న సమయంలో ఇంటి తలుపులు, కిటికీలు మూసి ఉంచాలి.
- శరీరానికి వేడిని కలిగించే ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి.
- నియంత్రణ లేని వణుకు ఉంటే వైద్యులను సంప్రదించాలి.
- ఆల్కాహాల్, శీతల పానీయాలకు దూరంగా ఉండాలి. వీటి వల్ల శరీరం డీహైడ్రేషన్‌కు గురయ్యే అవకాశం ఉంది.
- శరీర ఉష్ణోగ్రత తగ్గకుండా పొడి దుస్తులు ధరించాలి. తలను కప్పి చెవుల్లోకి చలిగాలి వెళ్లకుండా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి.
- చలి తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు చిన్నారులు, వృద్ధులు ఇంటి నుంచి బయటకు వెళ్లకుండా చూసుకోవాలి. బైక్‌లపై తిప్పడం, విహార యాత్రలకు తీసుకెళ్లడం వంటివి చేయరాదు.
- చలి తీవ్రత వల్ల జలుబు చేసి ఊపిరి తీసుకోవడంలో ఇబ్బంది ఏర్పడుతుంది. అలాంటి సమయంలో నెబ్యులైజర్ వినియోగించాలి.

ఉన్ని వస్త్రాల కొనుగోలుకు జనం ఆసక్తి

రోజు రోజుకూ రాత్రిపూట చలి తీవ్రత పెరుగుతుండటంతో ఒంటికి వేడినిచ్చే రగ్గులు, స్వెట్టర్లు, గ్లౌజ్‌లు, మంకీ క్యాప్‌లు వంటి ఉన్ని దుస్తులు కొనుగోలు చేసేందుకు జనం ఆసక్తి చూపుతున్నారు. దీంతో కూకట్‌పల్లి, బాలానగర్, ఓల్డ్ బోయినపల్లిలోని ప్రధాన రహదారుల పక్కన ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యాపారులు షాపులను ఏర్పాటు చేసి ఉన్ని దుస్తులను విక్రయిస్తున్నారు. కూకట్‌పల్లిలోని వై జంక్షన్ మెట్రో సమీపంలో నెల రోజుల ముందు నుంచే దుకాణాలు వెలిశాయి.



కూకట్‌పల్లి ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ సమీపంలో ప్రధాన రోడ్డుపై ఏర్పాటు చేసిన స్వెట్టర్, రగ్గుల విక్రయ దుకాణాలు

చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి



చిన్నారులకు వ్యాధులు సోకకుండా ఉండేందుకు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. చలినుంచి రక్షణ కోసం స్వెట్టర్లు తొడగాలి. వేడినీటితోనే స్నానం చేయించాలి. ప్రయాణాలు తగ్గించుకోవడం శ్రేయస్కరం. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. పెద్దల విషయానికి వస్తే రాత్రి వేళల్లో పనులు ముగించుకుని ఇంటికి వెళ్లే సమయంలో ఉన్ని దుస్తులు ధరించాలి. బైక్‌పై వెళ్లేవారు మంకీ క్యాపు, చేతులకు గ్లౌజ్‌లు ధరించాలి. గుండె సంబంధిత సమస్యలు ఉన్నవారు ఎక్కువగా చలిలో తిరగడం మంచిది కాదు.

- డాక్టర్ సంధ్య, మూసాపేట వైద్యాధికారి

పేదలకు వరం సీఎంఆర్‌ఎఫ్: ఎమ్మెల్యే గాంధీ



లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే గాంధీ

హైదర్‌నగర్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): సీఎంఆర్‌ఎఫ్ నిరుపేదలకు వరం లాంటిదని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చందానగర్‌కు చెందిన సుదర్శన్, ఎల్లమ్మబండకు చెందిన సీతకు ఒక్కొక్కరికి మంజూరైన రూ.1.50లక్షల చెక్కులను వారికి అందజేశామన్నారు. అనారోగ్య పరిస్థితులతో ఆస్పత్రిలో చికిత్స పొందిన నిరుపేద ప్రజలు సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సీఎంఆర్‌ఎఫ్ పేదలకు కొండంత భరోసాగా మారిందని ఆయన అన్నారు. కార్యక్రమంలో నాయకులు సంజీవరెడ్డి, జిల్లా గణేష్, నరేష్, చిరుమర్తి రాజు, మంజుల, పద్మ, రాధాబాయి తదితరులు పాల్గొన్నారు.

అదనపు గదులు ప్రారంభం

గచ్చిబౌలి, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి డివిజన్ ఆదర్శ్‌నగర్ కాలనీ సంక్షేమ సంఘం భవనం అదనపు గదులను రాష్ట్ర పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, భవన నిర్మాణం కోసం సీడీపీ ఫండ్స్ నుంచి రూ.5లక్షలు ప్రత్యేకంగా మంజూరు చేయడంతో పాటు అనతికాలంలో భవనాన్ని పూర్తిచేసి కాలనీ వాసులకు అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. కాలనీ వాసులు ఈ భవనాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. సభలు, సమావేశాలతో పాటు చిన్న చిన్న ఫంక్షన్లు, జన్మదిన వేడుకలు నిర్వహించుకోవచ్చని సూచించారు. కాలనీ అభివృద్ధి కోసం నిరంతరం తాను పరితపిస్తుంటానని, ఏ సమస్య వచ్చిన వెంటనే తనకు తెలియజేయాలని ఆయన కాలనీవాసులకు సూచించారు. కాలనీలో ఇప్పటికే అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాలని, మున్ముందు ఇంకా అభివృద్ధి చేస్తామని ఆయన స్థానికులకు హామీనిచ్చారు. కార్యక్రమంలో నాయకులు రవీందర్‌గౌడ్, రమణమూర్తి, స్థానికులు మల్లారెడ్డి, జీవీరావు, శ్రీనివాస్‌గౌడ్, మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

- రెడ్డి కార్పొరేషన్‌కు వెంటనే నిధులు మంజూరు చేయాలి
- 'ఐక్య వేదిక' డిమాండ్



పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఏనుగు సంతోష్‌రెడ్డితో రెడ్డి, ఐక్యవేదిక సభ్యులు

పేట్‌బషీరాబాద్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని రెడ్డి ఐక్య వేదిక సభ్యులన్నారు. రెడ్డి కార్పొరేషన్ కోసం నిధులు మంజూరు చేసిన పాలక వర్గాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రం ఇచ్చేందుకు గురువారం ముఖ్యమంత్రి నివాసానికి వెళ్తున్న రెడ్డి ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు సంతోష్‌రెడ్డిని పేట్‌బషీరాబాద్ పోలీసులు అరెస్టు చేయడాన్ని రెడ్డి ఐక్య వేదిక సభ్యులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు సంతోష్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నంది తిరుపతిరెడ్డి మాట్లాడుతూ, తమను అరెస్టు చేయడమంటే తెలంగాణలోని రెడ్డిలను అవమానించడమేనన్నారు. రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకొని కూడా పాలక వర్గాన్ని నియమించకుండా, నిధులు మంజూరు చేయకుండా కాలయాపన చేస్తూ పేద రెడ్డిలకు అన్యాయం చేస్తున్నారని మండి పడ్డారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రిని కలవడానికి నాయకుల ద్వారా సమయం తీసుకొని, రెడ్డి కార్పొరేషన్‌కు వెంటనే నిధులు మంజూరు చేసి, పాలకవర్గాన్ని నియమించాలని డిమాండ్ చేశారు. అక్రమ అరెస్టులతో ఉద్యమం ఆగదని, ఇచ్చిన మాటను కచ్చితంగా నిలబెట్టుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో రెడ్డి ఐక్యవేదిక నాయకులు బండ గోపాల్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లబెల్లి కరుణాకర్‌రెడ్డి, ఎలిమినేటి సుమన్‌రెడ్డి, కె. శివప్రసాద్‌రెడ్డి, రంగారెడ్డి, రాజ్‌కుమార్‌రెడ్డి, కె. గంగారెడ్డి, కరీమ్‌నగర్, సిద్దిపేట జిల్లాల అధ్యక్షులు వంచ సుదర్శన్‌రెడ్డి, దొంగల బాబురెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ద్విచక్ర వాహనంపై వెళ్తూ ప్రమాదానికి గురై రోడ్డుపక్కన కూర్చున్న యువకులు (ఫైల్)



గతంలో రహదారిపై పడిపోయి, గాయాలపాలైన యువతి



రహదారిపై మురుగు నీటితో ఆయిల్

వేస్ట్ ఆయిల్‌ను డ్రైనేజీలో కలిపేస్తున్నారు!

- ఎంటీఆర్ పరిశ్రమ యాజమాన్యం నిర్వాకం
- ప్రమాదాలకు గురవుతున్న ద్విచక్రవాహనదారులు

పేట్‌బషీరాబాద్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): గాంధీనగర్ ప్రధాన రోడ్డులోని ఎంటీఆర్ పరిశ్రమ నిర్వాహకులు పరిశ్రమలో వెలువడుతున్న వేస్ట్ ఆయిల్‌ను నేరుగా డ్రైనేజీలో కలపడంతో మ్యాన్‌హోళ్ల నుంచి మురుగుతో పాటు ఆయిల్ రోడ్డుపై పారుతోంది. దీంతో ఈ రహదారిలో ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులు, పాదచారులు ఆయిల్ జిట్టుకు జారి పడిపోతున్నారు. గురువారం ఉదయం మురుగు నీటిలో కలిసి ఆయిల్ రోడ్డుపై పారడంతో ఇద్దరు ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి పడిపోవడం తీవ్రగాయాలకు గురయ్యారు. పరిశ్రమ నిర్వాహకులు ఇష్టానుసారంగా ఆయిల్‌ను నేరుగా మ్యాన్‌హోల్‌లో పారబోయడంతో ప్రతినెలా రెండుసార్లు ఇలా వాహనదారులు జారి పడిపోతున్నారని, ఇప్పటి వరకు ఇక్కడ సుమారు 10 మంది ద్విచ్రవాహనదారులు ఇక్కడ ప్రమాదాలకు గురయ్యారని స్థానికులు చెప్తున్నారు. వాహనదారులు ఇక్కడ ప్రమాదాలకు గురవుతున్నా ఐలా అధికారులు పట్టించుకోవడం లేదని, స్థానికులు వారి తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఆగస్టు నెలలో రహదారిపై ఆయిల్ మురుగు నీరుతో కలిసి ఉండటంతో అందులో నుంచి వెళ్లిన వాహన దారులు గాయాలపాలయ్యారు. ఇలా ప్రమాదాలు జరుగుతున్న ఐలా, పీసీపీ అధికారులు ఎంటీఆర్ పరిశ్రమపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు, ప్రయాణీలు మండి పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మురుగు నీటిలో అక్రమం కలిపిన డ్రైనేజీ పైప్‌లైన్‌ను స్థానికులు కోరుతున్నారు.

మానవత్వం చాటుకున్న కేపీహెచ్‌బీ ఇన్‌స్పెక్టర్

హైదర్‌నగర్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్‌రెడ్డి మానవత్వం చాటుకున్నారు. రెండు నెలల క్రితం శాంతి అనే మహిళ రోడ్లపై తిరుగుతుండడాన్ని గమనించిన సీఐ ఓ హాస్టల్‌లో చేర్పించారు. ఆమె ఆరోగ్యం బాగాలేదని హాస్టల్ నిర్వాహకులు సీఐ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఆయన శాంతిని ఓ ఆశ్రమంలో చేర్పించి తన మానవత్వాన్ని చాటుకున్నారు.

బీసీల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలు

● బీఆర్ఎస్ నాయకుడు శ్రీకాంత్

హైదర్‌నగర్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు బీసీల హక్కులను కాలరాస్తున్నాయని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సిందం శ్రీకాంత్ ఆరోపించారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో బీసీలకు విద్యా, ఉపాధి, కాంట్రాక్ట్, రాజకీయాల్లో 42శాతం రిజర్వేషన్ కల్పిస్తామన్న హామీ ఏమైందని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆయన ప్రశ్నించారు. గురువారం ఆయన మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీసీలకు ప్రస్తుతం అమలులో ఉన్న 25శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండా కేవలం 17.08శాతం మాత్రమే అమలు చేయడం అన్యాయమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెప్పాలన్నారు.



ప్లాస్టిక్ గోదాములో ఎగిసి పడుతున్న మంటలు

ప్లాస్టిక్ గోదాములో అగ్నిప్రమాదం

జీడిమెట్ల, నవంబర్ 27(ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల పారిశ్రామికవాడలోని ప్లాస్టిక్ గోదాములో అగ్నిప్రమాదం జరిగింది. పారిశ్రామికవాడలోని వసంత కెమికల్స్ పక్కనే గల ప్లాస్టిక్ గోదాంలో ఉన్నట్టుండి బుధవారం అర్ధరాత్రి మంటలు చెలరేగాయి. గమనించిన స్థానికులు అగ్నిమాపక సిబ్బంది, జీడిమెట్ల పోలీసులకు సమాచారాన్ని అందించారు. అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ప్రమాదంలో ప్రాణనష్టం జరకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకొన్నారు. కేసు నమోదు చేసిన పోలీసులు గోదాములో అగ్నిప్రమాదం జరగడానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు.



రోడ్డు పక్కనే ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్

కంచె ఏర్పాటు ఎప్పుడో?

గాజులరామారం, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): చౌరస్తాలో ఒక పక్క నిత్యం ట్రాఫిక్‌జామ్, మరోపక్క రోడ్డును ఆనుకొని ఉన్న ట్రాన్స్‌పార్మర్‌తో ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. గాజులరామారం డివిజన్‌లోని మహాదేవ్‌పురం చౌరస్తాలో ఉన్న ట్రాన్స్‌పార్మర్ ప్రమాదాలకు నిలయంగా మారింది. చేతికందే ఎత్తులో ఉన్న విద్యుత్ వైర్లు, అప్పుడప్పుడు ఆ వైర్ల నుంచి వస్తున్న మంటలతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఈ ట్రాన్స్‌పార్మర్ చుట్టూ కంచెను ఏర్పాటు చేయాలని అధికారులకు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి చుట్టూ కంచెను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

మద్యం మత్తులో కిందపడి వ్యక్తి మృతి



మహేష్ (ఫైల్)

పేట్‌బషీరాబాద్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): మద్యం మత్తులో ఓ వ్యక్తి కింద పడి మృతి చెందాడు. పేట్‌బషీరాబాద్ పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. మంచిర్యాల జిల్లా కన్నెపల్లి గ్రామానికి చెందిన ఇబ్బడి మహేష్ (39) ఉపాధి నిమిత్తం రెండు నెలలు క్రితం హైదరాబాద్ వలస వచ్చి గుండ్లపోచంపల్లిలోని సాంకేత్, ప్రణామ్ విల్లాస్‌లో ఉంటున్న రాజేశ్వరరావు దగ్గర కేర్ టేకర్‌గా పని చేస్తున్నాడు. మద్యం అలవాటున్న మహేష్ ఈ నెల 26న అయోధ్య ఎక్స్ రోడ్డులోని బార్‌కు వెళ్లి మద్యం తాగి వస్తూ మత్తులో రోడ్డుపై పడిపోయాడు. ఉదయానికి మృతి చెంది ఉన్నాడు. కాగా, రోడ్డుపై పడిపోయిన మహేష్ పైకి లేవలేక అలానే పడి ఉండటంతో రాత్రి చలి తీవ్రతకు లేదా అతని అనారోగ్య కారణాలతో చనిపోయి ఉండ వచ్చని పోలీసులు భావిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



కాలనీవాసులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

స్ప్రింగ్‌ఫీల్డ్ కాలనీ సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తా

● ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

పేట్‌బషీరాబాద్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల డివిజన్‌లోని స్ప్రింగ్‌ఫీల్డ్ కాలనీ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను గురువారం పేట్‌బషీరాబాద్‌లోని క్యాంప్ కార్యాలయంలో కలిశారు. తమ కాలనీలోని రోడ్డు, డ్రైనేజీ పైప్‌లైన్ సమస్యలను పరిష్కరించడంతో పాటు జిమ్ పరికరాలను సమకూర్చాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. త్వరలోనే స్ప్రింగ్‌ఫీల్డ్ కాలనీలోని సమస్యలను పరిష్కరిస్తానని వారికి ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించని డీసీ వాహనం



సిగ్నల్‌ను జంప్ చేస్తున్న కుత్బుల్లాపూర్ డీసీ వాహనం

కుత్బుల్లాపూర్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి) : ట్రాఫిక్ నిబంధనలను పేదవారైనా.. ధనికుడైనా, ప్రైవేట్ ఉద్యోగైనా... ప్రభుత్వ ఉద్యోగైనా తూచా తప్పకుండా పాటించాల్సిందే. జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో మాత్రం ట్రాఫిక్ నిబంధనలు కేవలం సామాన్య ప్రజలు, వాహనదారులకే అన్న చందంగా మారింది. అధికారుల వాహనాలు ఏమాత్రం నిబంధనలు పాటించడం లేదన డంలో సందేహం లేదు. ఇందుకు ఉదాహరణ... గురువారం కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయం చౌరస్తాలో రెడ్ సిగ్నల్ ఉండగానే సాక్షాత్తు ఉప కమిషనర్‌కు చెందిన వాహనం క్రాస్ చేసి వెళ్లడం ఆంధ్రజ్యోతి కంట పడింది. నిబంధనలు పాటించాలని ఇతరులకు చెప్పాల్సిన అధికారి వాహనమే.. ఇలా నిబంధనలు పాటించకుంటే ఎలా..? అని పలువురు ప్రశ్నిస్తున్నారు. షయంపై ట్రాఫిక్ పోలీసులు ఏం చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే.



ప్లాస్టిక్ గోదాములో ఎగిసి పడుతున్న మంటలు

ప్లాస్టిక్ గోదాములో అగ్నిప్రమాదం

జీడిమెట్ల, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల పారిశ్రామికవాడలోని ప్లాస్టిక్ గోదాములో అగ్నిప్రమాదం జరిగింది. పారిశ్రామికవాడలోని వసంత కెమికల్స్ పక్కనే గల ప్లాస్టిక్ గోదాంలో ఉన్నట్టుండి బుధవారం అర్ధరాత్రి మంటలు చెలరేగాయి. గమనించిన స్థానికులు అగ్నిమాపక సిబ్బంది, జీడిమెట్ల పోలీసులకు సమాచారాన్ని అందించారు. అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ప్రమాదంలో ప్రాణనష్టం జరకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకొన్నారు. కేసు నమోదు చేసిన పోలీసులు గోదాములో అగ్నిప్రమాదం జరగడానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు.



రోడ్డు పక్కనే ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్

కంచె ఏర్పాటు ఎప్పుడో?

గాజులరామారం, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): చౌరస్తాలో ఒక పక్క నిత్యం ట్రాఫిక్‌జామ్, మరోపక్క రోడ్డును ఆనుకొని ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌తో ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. గాజులరామారం డివిజన్‌లోని మహాదేవ్‌పురం చౌరస్తాలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదాలకు నిలయంగా మారింది. చేతికందే ఎత్తులో ఉన్న విద్యుత్ వైర్లు, అప్పుడప్పుడు ఆ వైర్ల నుంచి వస్తున్న మంటలతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఈ ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ కంచెను ఏర్పాటు చేయాలని అధికారులకు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి చుట్టూ కంచెను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.



మర్యాదపూర్వక కలయిక

బోయినపల్లి విద్యుత్ కార్యాలయంలో ఎస్ఈగా పనిచేస్తున్న రవికుమార్‌కు సీఈగా ప్రమోషన్ రావడంతో బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన సూపరింటెండింగ్ ఇంజనీర్ కరుణాకర్ బాబును మేడ్చల్ డీఈ పోతరాజు, ఏడీ శ్రీకాంత్, ఏఈ శ్రీనివాసులు, కుత్బుల్లాపూర్ ఏఈలు గురువారం మర్యాదపూర్వకంగా మొక్కను బహూకరించారు.

-(పేట్‌బషీరాబాద్, ఆంధ్రజ్యోతి)

స్తంభానికి అల్లుకున్న చెట్టు తీగల తొలగింపు



చెట్టు తీగలను తొలగిస్తున్న విద్యుత్ సిబ్బంది

పేట్‌బషీరాబాద్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): 'స్తంభానికి అల్లుకున్న చెట్టు తీగలు- పొంచి ఉన్న విద్యుత్ ముప్పు' అని ఆంధ్రజ్యోతిలో గురువారం వచ్చిన కథనానికి విద్యుత్ అధికారులు స్పందించారు. జీడిమెట్ల డివిజన్ లోని వసంత విహార్ కాలనీ పార్కు సమీపంలో ఉన్న విద్యుత్ స్తంభానికి, తీగలకు అల్లుకున్న చెట్టు తీగలను, తాకుతున్న కొమ్మలను తొలగించారు. విద్యుత్ సమస్యలుంటే తమ దృష్టికి తీసుకు రావాలని, వెంటనే పరిష్కరిస్తామని ఏఈ జ్ఞానేశ్వర్ ప్రజలను కోరారు.

పడకేసిన పారిశుధ్యం..

పట్టించుకోని అధికార గణం!

- చెత్త తరలింపులో సిబ్బంది నిర్లక్ష్యం
- కాలనీలు, బస్తీల్లో పేరుకుపోతున్న చెత్త
- విజృంభిస్తున్న దోమలు, స్వైరవిహారం చేస్తున్న పందులు
- రోగాల బారిన జనం



షాపూర్‌నగర్ పీహెచ్‌సీ వద్ద పేరుకుపోయిన చెత్త

షాపూర్‌నగర్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): సూరారం, గాజులరామారం డివిజన్లలో పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైంది. చెత్త పేరుకుపోయి అనారోగ్యం పాలవుతున్నామని, దోమలు వృద్ధి చెంది కంటి మీద కునుకులేకుండా చేస్తున్నాయని పలు బస్తీలు, కాలనీల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హెచ్ఏఎల్‌కాలనీ, ఆదర్శనగర్, మార్కండేయనగర్, నెహ్రూనగర్, సంజయ్‌గాంధీనగర్, కళావతినగర్, న్యూషాపూర్‌నగర్‌తదితర కాలనీల్లో చెత్తను సకాలంలో తొలగించడంలో అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నార ఆయా కాలనీల ప్రజలు మండిపడుతున్నారు. ఇళ్ల మధ్య, కాలనీ రోడ్ల పక్కన గుట్టలుగా చెత్త పేరుకుపోవడంతో పందులు ఆవాసాలుగా మార్చుకున్నాయని, చెత్త కుళ్లిపోయి దుర్వాసన వస్తోందని, దోమలు కూడా విజృంభిస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు. కొందరు తమ ఇళ్లలోని చెత్తను చెత్త సేకరణ రిక్షావారికి ఇవ్వకుండా రోడ్డు పక్కన తెచ్చి పడేయడంతో కూడా చెత్త పేరుకుపోతోంది. ఇకనైనా ఉన్నతాధికారులు ప్రతి రోజూ పారిశుధ్య సిబ్బంది చెత్తను తరలించేలా చర్యలు తీసుకోవాలని, చెత్తను రోడ్డుపైన పడేసే వారిపై కఠినంగా వ్యవహరించాలని స్థానికులు కోరుతున్నారు.



షాపూర్‌నగర్ రైతు బజార్ వద్ద ..



హెచ్ఏఎల్ కాలనీలో ఇళ్ల మధ్య చెత్త

అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

- రెడ్డి కార్పొరేషన్‌కు వెంటనే నిధులు మంజూరు చేయాలి
- 'ఐక్య వేదిక' డిమాండ్



పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఏనుగు సంతోష్‌రెడ్డితో రెడ్డి ఐక్యవేదిక సభ్యులు

పేట్‌బషీరాబాద్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని రెడ్డి ఐక్య వేదిక సభ్యులన్నారు. రెడ్డి కార్పొరేషన్ కోసం నిధులు మంజూరు చేసిన పాలక వర్గాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రం ఇచ్చేందుకు గురువారం ముఖ్యమంత్రి నివాసానికి వెళ్తున్న రెడ్డి ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు సంతోష్‌రెడ్డిని పేట్‌బషీరాబాద్ పోలీసులు అరెస్టు చేయడాన్ని రెడ్డి ఐక్య వేదిక సభ్యులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు సంతోష్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంది తిరుపతిరెడ్డి మాట్లాడుతూ, తమను అరెస్టు చేయడమంటే తెలంగాణలోని రెడ్డిలను అవమానించడమేనన్నారు. రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకొని కూడా పాలక వర్గాన్ని నియమించకుండా, నిధులు మంజూరు చేయకుండా కాలయాపన చేస్తూ పేద రెడ్డిలకు అన్యాయం చేస్తున్నారని మండి పడ్డారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రిని కలవడానికి నాయకుల ద్వారా సమయం తీసుకొని, రెడ్డి కార్పొరేషన్‌కు వెంటనే నిధులు మంజూరు చేసి, పాలకవర్గాన్ని నియమించాలని డిమాండ్ చేశారు. అక్రమ అరెస్టులతో ఉద్యమం ఆగదని, ఇచ్చిన మాటను కచ్చితంగా నిలబెట్టుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో రెడ్డి ఐక్యవేదిక నాయకులు బండ గోపాల్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లబెల్లి కరుణాకర్‌రెడ్డి, ఎలిమినేటి సుమన్‌రెడ్డి, కె. శివప్రసాద్‌రెడ్డి, రంగారెడ్డి, రాజ్‌కుమార్‌రెడ్డి, కె. గంగారెడ్డి, కరీమ్‌నగర్, సిద్దిపేట జిల్లాల అధ్యక్షులు వంచ సుదర్శన్‌రెడ్డి, దొంగల బాబురెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ప్రారంభోత్సవంలో పాల్గొన్న మహ్మద్ రఫీ తదితరులు

సంక్షేమ సంఘం కార్యాలయం ప్రారంభం

కుత్బుల్లాపూర్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి) : గాజులరామారం డివిజన్ పరిధిలోని భగత్‌సింగ్‌నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన సంక్షేమ సంఘం కార్యాలయాన్ని డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకుడు మహ్మద్ రఫీ, కుత్బుల్లాపూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మారెడ్డితో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బస్తీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను ఈ కార్యాలయానికి వచ్చి తెలియజేస్తే, రికార్డుల్లో నమోదు చేసి సమస్య త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు నరేందర్‌గౌడ్, సాంబయ్య, శ్రీనివాస్‌రెడ్డి, సామ్రాట్ తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ భూమిలోని అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్న ప్రొక్లెయినర్

నిజాంపేటలో అక్రమ నిర్మాణాలు కూల్చివేత

నిజాంపేట, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి) : బాచుపల్లి మండల పరిధిలోని నిజాంపేటలోని సర్వే నెంబర్లు 334, 346లోని ప్రభుత్వ భూమిలో వెలిసిన అక్రమ నిర్మాణాలను తహసీల్దార్ వాణిరెడ్డి ఆదేశాల మేరకు ఆర్ఐలు భానుచందర్, మల్లేశ్వరరావు ప్రొక్లెయినర్ సహాయంతో గురువారం కూల్చివేయించారు. 9 గదులు, 8 కాంపౌండ్ వాల్స్‌ను నేల మట్టం చేశారు. ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించబోమని తహసీల్దార్ హెచ్చరించారు. ఎవ్వరైనా ప్రభుత్వ భూములను ఆక్రమించి నిర్మాణాలు చేపడితే రెవెన్యూ కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని స్థానికులకు సూచించారు.

పార్కులను పరిశీలించిన కమిషనర్

నిజాంపేట, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి) : నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ 22వ డివిజన్‌లోని పలు పార్కులను కమిషనర్ సాబేరు అలీ గురువారం అధికారులు, స్థానికులతో కలిసి పరిశీలించారు. పార్కుల్లో పారిశుధ్య పనులపై ఆరా తీశారు. అక్కడ నిర్వహించే అభివృద్ధి పనులను పరిశీలించారు. ప్రజలకు పార్కుల్లో ఎలాంటి అసౌకర్యం కలకుండా పారిశుధ్య సిబ్బంది పనులు కొనసాగించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా స్థానికులు కమిషనర్ దృష్టికి పలు సమస్యలను తీసుకెళ్లారు.



22వ డివిజన్‌లోని పార్కులో పర్యటిస్తున్న కమిషనర్ సాబేరు అలీ



బైక్‌పై వెళ్తూ ప్రమాదానికి గురై రోడ్డు పక్కన కూర్చొన్న యువకులు (ఫైల్)



గతంలో రహదారిపై పడిపోయి, గాయాలపాలైన యువతి



రహదారిపై మురుగు నీటితో ఆయిల్

వేస్ట్ ఆయిల్‌ను డ్రైనేజీలో కలిపేస్తున్నారు!

- ఎంటీఆర్ పరిశ్రమ యాజమాన్యం నిర్వాకం
- ప్రమాదాలకు గురవుతున్న ద్విచక్రవాహనదారులు

పేట్‌బషీరాబాద్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): గాంధీనగర్ ప్రధాన రోడ్డులోని ఎంటీఆర్ పరిశ్రమ నిర్వాహకులు పరిశ్రమలో వెలువడుతున్న వేస్ట్ ఆయిల్‌ను నేరుగా డ్రైనేజీలో కలపడంతో మ్యాన్‌హోళ్ల నుంచి మురుగుతో పాటు ఆయిల్ రోడ్డుపై పారుతోంది. దీంతో ఈ రహదారిలో ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులు, పాదచారులు ఆయిల్ జిట్టుకు జారి పడిపోతున్నారు. గురువారం ఉదయం మురుగు నీటిలో కలిసి ఆయిల్ రోడ్డుపై పారడంతో ఇద్దరు ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి పడిపోవడం తీవ్రగాయాలకు గురయ్యారు. పరిశ్రమ నిర్వాహకులు ఇష్టానుసారంగా ఆయిల్‌ను నేరుగా మ్యాన్‌హోల్‌లో పారబోయడంతో ప్రతినెలా రెండుసార్లు ఇలా వాహనదారులు జారి పడిపోతున్నారని, ఇప్పటి వరకు ఇక్కడ సుమారు 10 మంది ద్విచ్రవాహనదారులు ఇక్కడ ప్రమాదాలకు గురయ్యారని స్థానికులు చెప్తున్నారు. వాహనదారులు ఇక్కడ ప్రమాదాలకు గురవుతున్నా ఐలా అధికారులు పట్టించుకోవడం లేదని, స్థానికులు వారి తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆగస్టు నెలలో రహదారిపై ఆయిల్ మురుగు నీరుతో కలిసి ఉండటంతో అందులో నుంచి వెళ్లిన వాహనదారులు గాయాలపాలయ్యారు. ఇలా ప్రమాదాలు జరుగుతున్న ఐలా, పీసీబీ అధికారులు ఎంటీఆర్ పరిశ్రమపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు, ప్రయాణికులు మండి పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మురుగు నీటిలో అక్రమం కలిపిన డ్రైనేజీ పైప్‌లైన్‌ను స్థానికులు కోరుతున్నారు.

గేటును శాశ్వతంగా మూసేయొద్దంటూ 'సాకేత్ ప్రణామం' ఫ్లాట్ ఓనర్స్ ఆందోళన

దుండిగల్, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): సాకేత్ ప్రణామం అపార్ట్‌మెంట్‌కు తూర్పు వైపు ఉన్న గేటును శాశ్వతంగా మూసివేసి గోడను కట్టాలని తీసుకొన్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ అపార్ట్‌మెంట్ రెసిడెన్సీ ఆఫీసు ముందు ఫ్లాట్ ఓనర్స్ గురువారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఫ్లాట్ల యజమానులు రత్నం, నర్సింగ్‌రావు, శకుంతల, శశిసాయి, నిరంజన్‌రావు తదితరులు మాట్లాడుతూ, తూర్పువైపున 12 మీటర్ల వెడల్పు రోడ్డు ఉందని, ఆ రోడ్డు ద్వారానే గత ఐదేళ్లుగా రాకపోకలు సాగిస్తున్నామన్నారు. అయితే, కొత్తగా ఫ్లాట్లు కొనుగోలు చేసిన వారి కోసం బిల్డర్లు రాధాకృష్ణ, రవికుమార్, పాండు.. తూర్పు వైపు ఉన్న గేటును మూసి వేయాలని నిర్ణయం తీసుకొని, ఈనెల 13న డి బ్లాక్ వైపు కొత్తగా గేటును ఏర్పాటు చేశారన్నారు. తాము ఫ్లాట్లు కొనుగోలు చేసినపుడు తూర్పుగేటును మూసి వేస్తామని బిల్డర్ చెప్పలేదన్నారు. ప్లాన్‌కు వ్యతిరేకంగా గేటును మూసివేయొద్దని లిఖితపూర్వకంగా విజ్ఞప్తి చేసినా గేటును ఎందుకు మూసివేస్తున్నారో అర్థకావడం లేదన్నారు.

2న జ్యోతిరావు పూలే భవన్‌కు తరలి రావాలి: సీపీఎం

నిజాంపేట, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న రాజీవ్‌గృహకల్ప ఇళ్ల నివాసితుల బ్యాంక్ ఋణాలను మాఫీ చేయాలని డిసెంబరు 2న జ్యోతిరావు పూలే భవన్‌లో జరిగే ప్రజాపాలనలో దరఖాస్తులు చేయాలని సీపీఎం నాయకులు సూచించారు. ఈ మేరకు వారు గురువారం ఇంటింటికీ వెళ్లి చెప్పారు. ఈ సందర్భంగా సీపీఎం మేడ్చల్ జిల్లా కార్యదర్శి పి. సత్యం మాట్లాడుతూ, వైఎస్ఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు రాజీవ్‌గృహ కల్పలో ఇళ్లు కేటాయించారని గుర్తు చేశారు. ఆ ఇళ్లకు బ్యాంకుల్లో తీసుకున్న రుణాలను మాఫీ చేస్తామని అప్పటి ఉమ్మడి రాష్ట్రంలోను, తెలంగాణ ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా హామీ ఇచ్చి నెరవేర్చలేదన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ గృహకల్ప నివాసితుల బ్యాంక్ ఋణాలను మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం బాచుపల్లి మండల కార్యదర్శి వెంకటరామయ్య, పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు రాథోడ్ సంతోష్, రాజీవ్‌గృహకల్ప కార్యదర్శి బాలావీర్, పార్టీ నాయకులు స్వామి, కృష్ణారావు, వీరన్న, శ్రీను పాల్గొన్నారు.



ఇందిరమ్మ కాలనీని సందర్శించిన సీపీఐ నాయకులు

'పేదలను భయబ్రాంతులకు గురి చేస్తే సహించం'

నిజాంపేట, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి) : నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ ఇందిరమ్మ కాలనీ ఫేజ్-2లో నివసిస్తున్న పేదలలపై రోడ్డు ఆక్రమణ పేరుతో అధికారులు కక్ష సాధింపు తగదని సీపీఐ రాష్ట్ర నాయకుడు ఏసు రత్నం, సీపీఐ మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాసు అన్నారు. గురువారం వారు ఇందిరమ్మ కాలనీని సందర్శించి స్థానికులతో మాట్లాడారు. అనతరం మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ శ్యామ్ సుందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బలహీనులపై బలవంతుల దౌర్జం నశించాలన్నారు. ఇందిరమ్మ కాలనీ ఫేజ్-2లో నివసిస్తున్న పేదలను పక్కనే ఉన్న కాలనీవాసుల ఫిర్యాదుతో కొంతకాలంగా అధికారులు భయ బ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. ఇందిరమ్మ కాలనీ ఫేజ్-2లోని రోడ్డు ఒక్కటే విస్తరించడం కాకుండా, దాని చుట్టు పక్కల ఉన్న అని రోడ్లలోని ఆక్రమణలను తొలగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఆశీ యాదయ్య, దస్తగిరి,కుమార్, తులసి, చంద్రవతి, వెంకటేష్, లక్ష్మి, చందు పాల్గొన్నారు.

మద్యం మత్తులో కిందపడి వ్యక్తి మృతి



మహేష్ (ఫైల్)

పేట్‌బషీరాబాద్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి) : మద్యం మత్తులో ఓ వ్యక్తి కింద పడి మృతి చెందాడు. పేట్‌బషీరాబాద్ పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. మంచిర్యాల జిల్లా కన్నెపల్లి గ్రామానికి చెందిన ఇబ్బడి మహేష్ (39) ఉపాధి నిమిత్తం రెండు నెలలు క్రితం హైదరాబాద్ వలస వచ్చి గుండ్లపోచంపల్లిలోని సాంకేత్, ప్రణామ్ విల్లాస్‌లో ఉంటున్న రాజేశ్వరరావు దగ్గర కేర్ టేకర్‌గా పని చేస్తున్నాడు. మద్యం అలవాటున్న మహేష్ ఈ నెల 26న అయోధ్య ఎక్స్ రోడ్డులోని బార్‌కు వెళ్లి మద్యం తాగి వస్తూ మత్తులో రోడ్డుపై పడిపోయాడు. ఉదయానికి మృతి చెంది ఉన్నాడు. కాగా, రోడ్డుపై పడిపోయిన మహేష్ పైకి లేవలేక అలానే పడి ఉండటంతో రాత్రి చలి తీవ్రతకు లేదా అతని అనారోగ్య కారణాలతో చనిపోయి ఉండ వచ్చని పోలీసులు భావిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



కేఎంజీ కాలనీ రోడ్డుపై తిరుగుతున్న కుక్కల గుంపు

వీధి కుక్కల సంచారంతో భయాందోళన

కుత్బుల్లాపూర్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ సర్కిల్ కేఎంజీ కాలనీ, మాణిక్యనగర్ పరిసర ప్రాంతాల్లో వీధి కుక్కలు గుంపులుగా తిరుగుతూ స్థానికులకు భయబ్రాంతులకు గురి చేస్తున్నాయి. ప్రధానంగా పల్లవి స్కూల్ సమీపంలో రోడ్డుపై మోహరించి అటుగా రాకపోకలు సాగించే వారి వెంటపడుతున్నాయి. దీంతో ఉదయం, సాయంత్రం సమయంలో విద్యార్థులు, ఉద్యోగులు అటుగా వెళ్లేందుకు జంకుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి కేఎంజీ కాలనీ రోడ్డులో వీధి కుక్కలు సంచరించకుండా తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ట్రాఫిక్ చక్రబంధంలో శేరిలింగంపల్లి



కొండాపూర్ చౌరస్తాలో స్తంభించిన ట్రాఫిక్

- నిత్యం ట్రాఫిక్‌జామ్‌తో ఇబ్బంది పడుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు

గచ్చిబౌలి, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లిలో ట్రాఫిక్ సమస్యతో ప్రజలు, వాహనదారులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ఐటీ ఉద్యోగులు తమ కార్యాలయాలకు, విద్యార్థులు పాఠశాలలకు వెళ్లి వచ్చేందుకు నరకం చూస్తున్నారు. ఈ విషయంపై అధికారులకు పలుమార్లు విన్నవించిన ఎలాంటి ఫలితం లేదు. రహదారులను విస్తరిస్తే కొంతవరకైనా ట్రాఫిక్ సమస్య తగ్గుతుందని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



మైహోం మదీనాగూడలో మధ్యలో వదిలేసిన రోడ్డు పనులు

స్థానికులకు తప్పని ట్రాఫిక్ కష్టాలు..

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని లింగంపల్లి, తారానగర్ మీదుగా పాత ముంబయి రహదారిపై గుల్‌మొహర్‌పార్కు చౌరస్తా వద్ద గంటల తరబడి ట్రాఫిక్ జామ్ అవుతుంది. రోజూ ఉదయం 8గంటల నుంచి 12 గంటల వరకు ఈ సమస్య ఉంటుంది. మళ్లీ సాయంత్రం 3.30 నుంచి రాత్రి 9 గంటల వరకు భారీగా వాహనాలు నిలిచిపోతున్నాయి. దీనికితోడు రోడ్డుకు ఆనుకుని బహుళ అంతస్తుల భవనాలు నిర్మించడం వల్ల మరింత ట్రాఫిక్ జామ్ అవుతుందని స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

అధికారులు విఫలం

లింగంపల్లి గుల్‌మొహర్ చౌరస్తా వద్ద నిత్యం ట్రాఫిక్ సమస్యతో ఇబ్బందులు పడుతున్నాం. ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడంలో అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారు. ఇంటి నుంచి బయటకు వెళ్లాలంటేనే భయంగా ఉంది. గంటల తరబడి వాహనాలు ట్రాఫిక్‌లో చిక్కుకుపోతున్నాయి. ప్రత్యామ్నాయ రోడ్లు పూర్తి చేస్తే ట్రాఫిక్ సమస్య తగ్గుతుంది.

- రామస్వామియాదవ్, మాజీ కౌన్సిలర్, లింగంపల్లి

ప్రతిపాదనలకే పరిమితమా..?

శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ట్రాఫిక్ సమస్యను తగ్గించేందుకు గతంలో జీహెచ్‌ఎంసీ అధికారులు, ప్రాజెక్టు అధికారులు రోడ్డు విస్తరణకు కొన్ని ప్రతిపాదనలు సిద్ధం చేశారు. జీహెచ్‌ఎంసీ జోనల్ కార్యాలయం నుంచి చంద్రబాబునాయుడు తోట వైపు 80అడుగుల రోడ్డు ప్రతిపాదించారు. ఆర్టీసీ కాలనీ మీదుగా మదీనగూడ మైహోం వద్ద జాతీయ రహదారి వరకు రోడ్డును వేసేందుకు కూడా ప్రతిపాదనలు సిద్ధం చేశారు. మరోవైపు రైల్వేట్రాక్ నుంచి జాతీయ రహదారి 66 వరకు రోడ్డు వేయలేదు. జీహెచ్‌ఎంసీ జోనల్ కార్యాలయం నుంచి నల్లగండ్ల పెద్దచెరువు మీదుగా గోపన్‌పల్లి రోడ్డును కలుపుతూ రోడ్డు ప్రతిపాదించి కొంతవరకు రోడ్డు వేసి మధ్యలో నిలిపివేశారు. రోడ్డు విస్తరణకు ప్రతిపాదనలు సిద్ధం చేయడం.. పనులు మధ్యలో నిలిపివేయడం అధికారులకు అలవాటుగా మారిపోయింది. జీహెచ్‌ఎంసీ అధికారుల మాటలకు, చేష్టలకు పొంతన లేకుండా పోతుందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు రోడ్డు విస్తరణకు చేసిన ప్రతిపాదనలను పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

కొత్త రోడ్డు వేసేందుకు చర్యలు

లింగంపల్లిలో కొత్తగా రోడ్డు నిర్మించేందుకు ప్రతిపాదనలు చేశాం. సాంకేతిక కారణాలతో గతంలో అధికారులు పూర్తి చేయలేదు. ఈ ప్రతిపాదనలను మళ్లీ తాము పరిశీలించి కొత్తగా రోడ్లు వేసేందుకు చర్యలు తీసుకుంటాం. ఈ విషయం జీహెచ్‌ఎంసీ ఉన్నతాధికారుల దృష్టిలో ఉంది. ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నిస్తాం.

- శంకర్‌నాయక్, ఎస్ఈ, శేరిలింగంపల్లి వెస్ట్‌జోన్

● ఎమ్మెల్యే నవీన్‌యాదవ్‌కు శుభాకాంక్షలు



జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్‌యాదవ్‌ను శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ గురువారం ఆయన స్వగృహంలో కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట శిరీష డెవలపర్స్ అధినేతలు రాజుయాదవ్, సాయిరాంయాదవ్ తదితరులు ఉన్నారు.

- గచ్చిబౌలి, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి)

బీసీల హక్కులను కాలరాస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

- బీఆర్ఎస్ నాయకుడు శ్రీకాంత్

హైదర్‌నగర్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు బీసీల హక్కులను కాలరాస్తున్నాయని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సిందం శ్రీకాంత్ ఆరోపించారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో బీసీలకు విద్యా, ఉపాధి, కాంట్రాక్ట్, రాజకీయాల్లో 42శాతం రిజర్వేషన్ కల్పిస్తామన్న హామీ ఏమైందని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆయన ప్రశ్నించారు. గురువారం ఆయన మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీసీలకు ప్రస్తుతం అమలులో ఉన్న 25శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండా కేవలం 17.08శాతం మాత్రమే అమలు చేయడం అన్యాయమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెప్పాలన్నారు.



మహాపడిపూజలో పాల్గొన్న అయ్యప్ప స్వాములు

ఘనంగా అయ్యప్ప మహాపడిపూజ

గచ్చిబౌలి, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): కొండాపూర్ డివిజన్ ఏ-బ్లాక్‌లోని రామాలయంలో గురువారం మహాపడిపూజ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మాలాధరణ భక్తులు పెద్దఎత్తున పాల్గొని అయ్యప్పకు పూజలు చేశారు. అనంతరం అయ్యప్ప మాలాధరణ భక్తులకు నిర్వాహకులు భిక్షను ఏర్పాటు చేశారు.

డీసీసీ అధ్యక్షుడికి శుభాకాంక్షల వెల్లువ

హైదర్‌నగర్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): డీసీసీ అధ్యక్షుడిగా నియమితులైన తోటకూర వజ్రేష్‌యాదవ్‌కు పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. గురువారం ఆయన నివాసంలో టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం నాయకులతో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మేడ్చల్ ఏఎంసీ చైర్మన్ నర్సింలుయాదవ్, టీఎంసీ ఉపాధ్యక్షురాలు అంజలియాదవ్, బీ-బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, కృష్ణ రాజపుత్, ప్రవీణ్‌కుమార్, మహేష్‌యాదవ్, మొయినుద్దీన్ పాల్గొన్నారు.



పోలీస్ సిబ్బందితో మాట్లాడుతున్న సీపీ అవినాష్ మహంతి

ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించాలి

- సీపీ అవినాష్ మహంతి

మియాపూర్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): సమస్య పరిష్కారం పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులు, ప్రజలతో మర్యాదగా మాట్లాడాలని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి పోలీస్ సిబ్బందికి సూచించారు. మియాపూర్ పోలీస్ స్టేషన్‌కు గురువారం సీపీ అవినాష్ మహంతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీసుల విధుల నిర్వహణ, పనితీరు, నమోదవుతున్న కేసులు, పరిష్కారం, పెట్రోలింగ్, క్రైమ్ నమోదు తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. పోలీసులకు పలు సూచనలు చేశారు. ప్రజలకు పోలీసులపై పెట్టుకున్న నమ్మకాన్ని వొమ్ము చేయకుండా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీపీ రితిరాజ్, ఏసీపీ శ్రీనివాస్, ఇన్‌స్పెక్టర్ శివప్రసాద్, డీఐ రమేష్ నాయుడు, ఎస్ఐలు, ఇతర పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పేదలకు వరం సీఎంఆర్ఎఫ్: ఎమ్మెల్యే గాంధీ

హైదర్‌నగర్/ మియాపూర్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరం లాంటిదని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చందానగర్‌కు చెందిన సుదర్శన్, ఎల్లమ్మబండకు చెందిన సీతకు ఒక్కొక్కరికి మంజూరైన రూ.1.50లక్షల చెక్కులను వారికి అందజేశామన్నారు. అనారోగ్య పరిస్థితులతో ఆస్పత్రిలో చికిత్స పొందిన నిరుపేద ప్రజలు సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సీఎంఆర్ఎఫ్ పేదలకు కొండంత భరోసాగా మారిందని ఆయన అన్నారు. కార్యక్రమంలో నాయకులు సంజీవరెడ్డి, జిల్లా గణేష్, నరేష్, చిరుమర్తి రాజు, మంజుల, పద్మ, రాధాబాయి తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే గాంధీ

అదనపు గదులు ప్రారంభం

గచ్చిబౌలి, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి డివిజన్ ఆదర్శనగర్ కాలనీ సంక్షేమ సంఘం భవనం అదనపు గదులను రాష్ట్ర పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, భవన నిర్మాణం కోసం సీడీపీ ఫండ్స్ నుంచి రూ.5లక్షలు ప్రత్యేకంగా మంజూరు చేయడంతో పాటు అనతికాలంలో భవనాన్ని పూర్తిచేసి కాలనీ వాసులకు అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. కాలనీ వాసులు ఈ భవనాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. సభలు, సమావేశాలతో పాటు చిన్న చిన్న ఫంక్షన్లు, జన్మదిన వేడుకలు నిర్వహించుకోవచ్చని సూచించారు. కాలనీ అభివృద్ధి కోసం నిరంతరం తాను పరితపిస్తుంటానని, ఏ సమస్య వచ్చిన వెంటనే తనకు తెలియజేయాలని ఆయన కాలనీవాసులకు సూచించారు. కాలనీలో ఇప్పటికే అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాలని, మున్ముందు ఇంకా అభివృద్ధి చేస్తామని ఆయన స్థానికులకు హామీనిచ్చారు. నాయకులు రవీందర్‌గౌడ్, రమణమూర్తి, స్థానికులు మల్లారెడ్డి, జీవీరావు, శ్రీనివాస్‌గౌడ్, మోహన్‌రావు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు

- సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు

హైదరాబాద్ సిటీ, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): సైబరాబాద్‌లో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు పోలీసులు తెలిపారు. సైబరాబాద్‌లో ట్రాఫిక్ సమస్యలపై జీహెచ్‌ఎంసీ ఉన్నతాధికారులతో ట్రాఫిక్ పోలీసులు సమావేశమయ్యారు. గురువారం గచ్చిబౌలిలోని పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో జరిగిన సమన్వయ సమావేశంలో జీహెచ్‌ఎంసీ శేరిలింగంపల్లి, చార్మినార్ జోన్ల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో సైబరాబాద్ జాయింట్ సీపీ ట్రాఫిక్ డా.భూపాల్, జీహెచ్‌ఎంసీ శేరిలింగంపల్లి జోన్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే, జాయింట్ కమిషనర్ ప్రశాంతి, ప్రాజెక్ట్ ఇంజనీర్లు పలు అంశాలపై చర్చించారు. ఐటీ కారిడార్ పరిధిలో ట్రాఫిక్ సమస్య, పాదచారుల భద్రత, నీటి ముంపు సమస్యలు, రోడ్ల అభివృద్ధి, సిగ్నల్ వ్యవస్థల మెరుగుదలపై సమావేశంలో ప్రధానంగా చర్చించారు. ప్రధాన జంక్షన్ల వద్ద అండర్‌పాసులు, ఫ్లైఓవర్లు, స్కైవాక్‌లు, ఫుట్‌పాత్‌లు నిర్మించడం, పెండింగ్‌లో ఉన్న రోడ్డు పనులను వేగవంతం చేయడం, డ్రైనేజీ వ్యవస్థను బలోపేతం చేయాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు. అదేవిధంగా పాదచారులు, ద్విచక్ర వాహనదారుల భద్రత కోసం ప్రత్యేక సర్వీస్ రోడ్లు, రక్షిత క్రాసింగ్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. రాబోయే కేఎస్ఆర్ ప్రాజెక్టుల కారణంగా ఐఐటీ జంక్షన్ వద్ద ట్రాఫిక్‌పై పడే ప్రభావాన్ని ముందుగానే అంచనా వేసి ప్రత్యామ్నాయ మార్గాలను సిద్ధం చేయాలని అధికారులు సూచించారు. మాదాపూర్ ట్రాఫిక్ డీసీపీ సాయి మనోహర్, మేడ్చల్ ట్రాఫిక్ డీసీపీలు రంజన్ రతన్‌కుమార్, ఏసీపీలు, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు, జీహెచ్‌ఎంసీ అధికారులు పాల్గొన్నారు.



ఐటీ కారిడార్‌లో ట్రాఫిక్ సమస్యలపై జీహెచ్‌ఎంసీ ఉన్నతాధికారులతో సమావేశమైన సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు

సాయిబాబా ఆలయంలో పూజలు

హైదర్‌నగర్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్‌లోని షిరిడీ సాయిబాబా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. హారతి పూజలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్‌గౌడ్ పాల్గొన్నారు. సాయిబాబా దయతో అందరూ బాగుండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, భక్తులు, స్థానికులు పాల్గొన్నారు.



అన్నప్రసాద వితరణలో పాల్గొన్న భక్తులు

మాదకద్రవ్యాలు కలిగి ఉన్న వ్యక్తి అరెస్ట్

రాయదుర్గం, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): మాదక ద్రవ్యాలు కలిగి ఉన్న ఓ వ్యక్తిని రాయదుర్గం పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. గచ్చిబౌలిలోని ఓ ఆస్పత్రి సమీపంలో ఓ వ్యక్తి డ్రై గంజాయి, ఓజీ కుష్, ఎండీఎంఏ ఎక్టసీ మాత్రలు కలిగి ఉన్నాడనే పక్కా సమాచారం అందడంతో పోలీసులు 26న రాత్రి దాడి చేసి అతణ్ని అదుపులోకి తీసుకున్నారు. అతడు శ్రీకిరెడ్డి పృథ్వీగా గుర్తించారు. అతని వద్ద నుంచి డ్రై గంజాయి 11.27 గ్రాములు, ఓజీకుష్ 1.32గ్రాములు, ఎండీఎంఏ ఎక్టసీ 3 మాత్రలు (1.43గ్రాములు), ఒక సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు. మాదక ద్రవ్యాలు అమ్మినా.. కొనుగోలు చేసినా వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.



నిందితుడి నుంచి స్వాధీనం చేసుకున్న మాదక ద్రవ్యాలు, సెల్‌ఫోన్

మద్యం మత్తులో వ్యక్తి మృతి



మహేష్(ఫైల్)

పేట్‌బషీరాబాద్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): మద్యం మత్తులో ఓ వ్యక్తి కింద పడి మృతి చెందాడు. పేట్‌బషీరాబాద్ పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. మంచిర్యాల జిల్లా కన్నెపల్లి గ్రామానికి చెందిన ఇబ్బడి మహేష్ (39) ఉపాధి నిమిత్తం రెండు నెలలు క్రితం హైదరాబాద్ వలస వచ్చి గుండ్లపోచంపల్లిలోని సాంకేత్, ప్రణామ్ విల్లాస్‌లో ఉంటున్న రాజేశ్వరరావు దగ్గర కేర్ టేకర్‌గా పని చేస్తున్నాడు. మద్యం అలవాటున్న మహేష్ ఈ నెల 26న అయోధ్య ఎక్స్ రోడ్డులోని బార్‌కు వెళ్లి మద్యం తాగి వస్తూ మత్తులో రోడ్డుపై పడిపోయాడు. ఉదయానికి మృతి చెంది ఉన్నాడు. కాగా, రోడ్డుపై పడిపోయిన మహేష్ పైకి లేవలేక అలానే పడి ఉండటంతో రాత్రి చలి తీవ్రతకు లేదా అతని అనారోగ్య కారణాలతో చనిపోయి ఉండ వచ్చని పోలీసులు భావిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



ప్లాస్టిక్ గోదాములో ఎగిసి పడుతున్న మంటలు

ప్లాస్టిక్ గోదాములో అగ్నిప్రమాదం

జీడిమెట్ల, నవంబర్ 27 (ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల పారిశ్రామికవాడలోని ప్లాస్టిక్ గోదాములో అగ్నిప్రమాదం జరిగింది. పారిశ్రామికవాడలోని వసంత కెమికల్స్ పక్కనే గల ప్లాస్టిక్ గోదాంలో ఉన్నట్టుండి బుధవారం అర్ధరాత్రి మంటలు చెలరేగాయి. గమనించిన స్థానికులు అగ్నిమాపక సిబ్బంది, జీడిమెట్ల పోలీసులకు సమాచారాన్ని అందించారు. అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ప్రమాదంలో ప్రాణనష్టం జరకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకొన్నారు. కేసు నమోదు చేసిన పోలీసులు గోదాములో అగ్నిప్రమాదం జరగడానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు.



రోడ్డు పక్కనే ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్

కంచె ఏర్పాటు ఎప్పుడో?

గాజులరామారం, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): చౌరస్తాలో ఒక పక్క నిత్యం ట్రాఫిక్‌జామ్, మరోపక్క రోడ్డును ఆనుకొని ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌తో ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. గాజులరామారం డివిజన్‌లోని మహాదేవ్‌పురం చౌరస్తాలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదాలకు నిలయంగా మారింది. చేతికందే ఎత్తులో ఉన్న విద్యుత్ వైర్లు, అప్పుడప్పుడు ఆ వైర్ల నుంచి వస్తున్న మంటలతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఈ ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ కంచెను ఏర్పాటు చేయాలని అధికారులకు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి చుట్టూ కంచెను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

చలికాలం జరభద్రం



మూసాపేట పీహెచ్‌సీలో వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ సంధ్య

చిన్నారులు, వృద్ధులపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ● జాగ్రత్తలు తప్పనిసరంటున్న వైద్యనిపుణులు

కూకట్‌పల్లి, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): రోజురోజుకూ చలి తీవ్రత పెరుగుతోంది. శీతల గాలులతో పాటు వ్యాధులు అదే స్థాయిలో విజృంభిస్తాయి. సరైన జాగ్రత్తలు పాటించకుంటే.. ఆస్తమా, ఆయాసం వంటి గుండెజబ్బులు ఇబ్బంది పెడతాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఉదయం జాగింగ్, వాకింగ్‌కు వెళ్తే చర్మం పొడిబారి బిగుసుగా మారే అవకాశం ఉందంటున్నారు. శీతా కాలంలో కాళ్ల మడమలు, పెదాలు, పగలడం వంటి సమస్యలు వస్తాయి. ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులపై చలి ప్రభావం ఎక్కువగా ఉంటుంది. జాగ్రత్తలు పాటిస్తే చలికాలంలో వ్యాధుల బారిన పడకుండా రక్షించుకోవచ్చని సూచిస్తున్నారు.

అప్రమత్తంగా ఉండాలి

ఆస్తమా, ఆయాసం వంటి వ్యాధిగ్రస్తులు వారికి సంబంధించిన మందులు ఎప్పుడు అందుబాటులో ఉంచుకోవాలి. దుమ్ము, ధూళికి దూరంగా ఉండాలి. చల్లని గాలిలో తిరగరాదు. శ్వాసనాళాలు మూసుకుపోకుండా డాక్టర్ సలహా మేరకే మందులు వాడాలి.

జాగ్రత్తలు తప్పనిసరి..

- చలిగాలులు వీస్తున్న సమయంలో ఇంటి తలుపులు, కిటికీలు మూసి ఉంచాలి.
- శరీరానికి వేడిని కలిగించే ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి.
- నియంత్రణ లేని వణుకు ఉంటే వైద్యులను సంప్రదించాలి.
- ఆల్కాహాల్, శీతల పానీయాలకు దూరంగా ఉండాలి. వీటి వల్ల శరీరం డీహైడ్రేషన్‌కు గురయ్యే అవకాశం ఉంది.
- శరీర ఉష్ణోగ్రత తగ్గకుండా పొడి దుస్తులు ధరించాలి. తలను కప్పి చెవుల్లోకి చలిగాలి వెళ్లకుండా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి.
- చలి తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు చిన్నారులు, వృద్ధులు ఇంటి నుంచి బయటకు వెళ్లకుండా చూసుకోవాలి. బైక్‌లపై తిప్పడం, విహార యాత్రలకు తీసుకెళ్లడం వంటివి చేయరాదు.
- చలి తీవ్రత వల్ల జలుబు చేసి ఊపిరి తీసుకోవడంలో ఇబ్బంది ఏర్పడుతుంది. అలాంటి సమయంలో నెబ్యులైజర్ వినియోగించాలి.

ఉన్ని వస్త్రాల కొనుగోలుకు జనం ఆసక్తి..

రోజు రోజుకూ రాత్రిపూట చలి తీవ్రత పెరుగుతుండటంతో ఒంటికి వేడినిచ్చే రగ్గులు, స్వెట్టర్లు, గ్లౌజ్‌లు, మంకీ క్యాప్‌లు వంటి ఉన్ని దుస్తులు కొనుగోలు చేసేందుకు జనం ఆసక్తి చూపుతున్నారు. దీంతో కూకట్‌పల్లి, బాలానగర్, ఓల్డ్ బోయినపల్లిలోని ప్రధాన రహదారుల పక్కన ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యాపారులు షాపులను ఏర్పాటు చేసి ఉన్ని దుస్తులను విక్రయిస్తున్నారు. కూకట్‌పల్లిలోని వై జంక్షన్ మెట్రో సమీపంలో నెల రోజుల ముందు నుంచే దుకాణాలు వెలిశాయి.



కూకట్‌పల్లి ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ సమీపంలో ప్రధాన రోడ్డుపై ఏర్పాటు చేసిన స్వెట్టర్, రగ్గుల విక్రయ దుకాణాలు

చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి



చిన్నారులకు వ్యాధులు సోకకుండా ఉండేందుకు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. చలినుంచి రక్షణ కోసం స్వెట్టర్లు తొడగాలి. వేడినీటితోనే స్నానం చేయించాలి. ప్రయాణాలు తగ్గించుకోవడం శ్రేయస్కరం. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. పెద్దల విషయానికి వస్తే రాత్రి వేళల్లో పనులు ముగించుకుని ఇంటికి వెళ్లే సమయంలో ఉన్ని దుస్తులు ధరించాలి. బైక్‌పై వెళ్లేవారు మంకీ క్యాపు, చేతులకు గ్లౌజ్‌లు ధరించాలి. గుండె సంబంధిత సమస్యలు ఉన్నవారు ఎక్కువగా చలిలో తిరగడం మంచిది కాదు.

- డాక్టర్ సంధ్య, మూసాపేట వైద్యాధికారి